https://siddipettimes.com


# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక



నిజాం పాలనలో తెలుగు సంస్కృతిని వికసింపజేసిన మహనీయుడు సురవరం 2లో..

సంపుటి - 02 | సంచిక -351 | తెలంగాణ | శుక్రవారం | తేదీ: 29.05.2026 | ఎడిటర్ : మడూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3



## హైదరాబాద్ భూములకు చుక్కలు..

# రాయదుర్గంలో ఎకరా రూ.237 కోట్లు!

- టీజీఐఐసీ నిర్వహించిన ఈ-వేలంలో పాత రికార్డులన్నీ బద్దలు
- 6.29 ఎకరాల ప్లాట్‌ను రూ.1,490.73 కోట్లకు దక్కించుకున్న గౌర వెంచర్స్
- రావిర్యాలలో గరిష్ఠంగా రూ.83,500 పలికిన చదరపు గజం భూమి ధర

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 : మహానగరంలో భూముల ధరలు ఆకాశాన్నంటాయి. నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో ఎకరం భూమి రూ.100 కోట్లు అంటేనే దేశమంతా ఆశ్చర్యపోగా.. గతేడాది అది రూ.177 కోట్లకు చేరి రికార్డు సృష్టించింది. ఇప్పుడు ఆ రికార్డులన్నీ కనుమరుగయ్యేలా ఏకంగా రూ.200 కోట్ల మార్కును దాటి సరికొత్త ఆల్-టైమ్ రికార్డు నమోదైంది.

## ఎన్టీఆర్ రాజకీయాలకు అతీతమైన

# జాతి స్ఫూర్తి

-మైత్రీవనం చౌరస్తాలో వైభవంగా నందమూరి తారకరామారావు విగ్రహా-విష్కరణ
-కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల్లో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి ఉంటుందని వెల్లడి
-కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ముఖ్యమంత్రి



## సీఎం రేవంత్‌రెడ్డి

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 : కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా జాతి గర్వించదగ్గ నాయకుడు నందమూరి తారక రామారావు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలో మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఒక ముఖ్యమంత్రిగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన జీవితకాలం గుర్తుండిపోయే జ్ఞాపకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశచరిత్ర నుంచి ఎవరు స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతిరత్నాలను తలచుకోవాలని, అందులో ఒకరు ఎన్టీఆర్ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ తర్వాత మూడోతరంలో నీతి, నిజాయతీ, ఉక్కు సంకల్పం కలిగిన నాయకుడు ఎన్టీఆరేనని స్మరించుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఆవిష్కరించడంపై విమర్శలు చేసేవారికి ఇది కేవలం విగ్రహం మాత్రమే కాదు.. రాజకీయాలకు అతీతమైన స్ఫూర్తి అని సమాధానమిచ్చారు.

2లో..

# సవాల్ నిలబెట్టుకున్నాకే కాంగ్రెస్ ఓట్లు అడగాలి



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామన్న పొంగులేటి సవాల్‌పై ప్రతిసవాల్
- హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించిన ఘనత భారాసదేనని స్పష్టీకరణ
- గత రెండున్నర ఏళ్లలో నగరంలో కట్టినవి ఎన్ని? కూల్చినవి ఎన్ని? శ్వేతపత్రం డిమాండ్

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 : రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని గతంలో సవాల్ విసిరిన మంత్రి పొంగులేటి.. ఆ సవాల్‌ను నిలబెట్టుకున్న తర్వాతే ప్రజలను ఓట్లు అడగాలని కేటీఆర్ ప్రతిసవాల్ చేశారు. సవాళ్లు విసరడం, ఆ తర్వాత చేతులెత్తేయడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని, శపథాలు చేయడం మాని చేతనైతే ఆచరణలో చేసి చూపించాలని హితవు పలికారు.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రాజీనామా..

## డీకే శివకుమార్‌కు లైన్ క్లియర్!

- అధిష్ఠానం ఆదేశాలతో లోక్‌భవన్‌కు వెళ్లి రాజీనామా పత్రం సమర్పించిన ముఖ్యమంత్రి
- మతఛాందస శక్తులపై చివరి శ్వాస వరకు పోరాడతానని సిద్ధరామయ్య ప్రకటన
- ప్రమాణ స్వీకార ముహూర్తంపై డీకే కసరత్తు.. బెంగళూరు నుంచి దిల్లీకి చేరిన రాజకీయాలు

2లో..

బెంగళూరు : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాంగ్రెస్ అధిష్ఠానం సూచనతో తన పదవికి రాజీనామా చేశారు. కొందరు మంత్రులు, అభిమానులు వద్దంటున్నా ఆయన వెనకడుగు వేయలేదు. గురువారం నాడు తన మంత్రివర్గ సహచరులకు అల్పాహార సమావేశం ఏర్పాటు చేసి, అందులోనే తాను రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు.





## ధాన్యం సేకరణపై

# బీజేపీ, బీఆర్ఎస్ లను నిలదీయాలి

- డిప్యూటీ సీఎం భట్టి
- రాష్ట్రం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం ఎందుకు తీసుకోవడం లేదో బీజేపీ నేతలను రైతులు ప్రశ్నించాలి
- రెండేళ్లలోనే భారాస పదేళ్ల హయాం కంటే ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడి
- బోనకల్లు, కొడంగల్‌ను సంపూర్ణ సోలార్ మండలాలుగా తీర్చిదిద్దుతామని ప్రకటన

2లో..

సిద్దిపేట టైమ్స్, ఖమ్మం, మే 28 : రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొంటున్న ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదో కల్లాల దారిపట్టిన భాజపా నాయకులను రైతులు నిలదీయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మద్దతు ధర ప్రకటించటంతో సరిపోదని, తాము కొన్న ధాన్యాన్ని బాధ్యతగా ఎఫ్‌సీఐ గోదాములకు తరలించాలని రెండేళ్లుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర మంత్రులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

- నల్గొండ, భద్రాద్రి, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఎఫెక్ట్
- కొనుగోలు కేంద్రాల్లో నీటిపాలైన వడ్లు, మక్కలు..
- కళ్లముందే కొట్టుకుపోవడంతో రైతుల ఆందోళన
- పలు ప్రాంతాల్లో వర్షం కురిసినా..
- రాష్ట్రంలో గరిష్ఠంగా 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదైన ఉష్ణోగ్రతలు

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 : తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ అకాల వర్షం కురిసింది. ముఖ్యంగా నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ తదితర జిల్లాల్లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం బీభత్సం సృష్టించింది. ఈ అకస్మాత్తు వానల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులు తీవ్ర పంట నష్టాన్ని చవిచూశారు. చేతికొచ్చిన పంట చేనులోనే నీటిపాలు కావడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అకాల వర్షా ల ప్రభావం ధాన్యం కొనుగోలు కేంద్రాలపై తీవ్రంగా పడింది. ఐకేపీ కేంద్రాల్లో రైతులు విక్రయానికి ఉంచిన వడ్లు, మక్కలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఐకేపీ కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. ముఖ్యంగా నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, పెంబి మండలాలు, అలాగే కొమురంభీమ్ జిల్లాలోని కాగజ్ నగర్, కౌటాల మండలాల్లో భారీ వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యమంతా తడిసిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.





# ఉగ్రవాదంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలు తగవు

- భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్
- రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులకు మద్దతివ్వడాన్ని తప్పుబట్టిన జాతీయ భద్రతా సలహాదారు
- సైప్రస్ వేదికగా ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో భేటీ అయిన ఎస్.జైశంకర్
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తాజా పరిస్థితులు, శాంతి స్థాపన చర్యలపై కీలక చర్చలు

2లో..

# ఉగ్రవాదంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలు తగవు

**- భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్**

**మాస్కో :** ఉగ్రవాదంపై పోరులో ప్రపంచ దేశాలు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించడం తగదని భారత జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజీత్ డోభాల్ స్పష్టం చేశారు. రష్యాలో గురువారం జరిగిన అంతర్జాతీయ భద్రతా ఫోరంలో ఆయన ప్రసంగించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ముక్తకంఠంతో ఖండించాలని, రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులకు మద్దతివ్వడం సరికాదని పరోక్షంగా చైనా, పాకిస్థాన్‌లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా ఎదురవుతున్న భద్రతా ముప్పులను సమర్థంగా ఎదుర్కొవాలంటే.. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన అంతర్జాతీయ వ్యవస్థల్లో తక్షణమే సంస్కరణలు తేవాల్సిన అవసరం ఉందని, ఇందులో దక్షిణార్ధగోళ (గ్లోబల్ సౌత్) దేశాల అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, సైప్రస్‌లోని లిమాసోల్ నగరంలో జరుగుతున్న ఐరోపా యూనియన్ విదేశాంగ మంత్రుల అనధికారిక సమావేశం (జిమ్నిక్ ఫోరం) వేదికగా భారత విదేశీవ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్.. ఉక్రెయిన్ విదేశాంగమంత్రి ఆంద్రీ సిబిహాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన ఇరువురు నేతలు.. శాంతి నెలకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశం ఎంతో ప్రయోజనకరంగా సాగిందని, ఉక్రెయిన్ ఘర్షణపై ఇరుపక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయని జైశంకర్ సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారు. తాము యుద్ధాన్ని ముగించి సమగ్ర శాంతిని కోరుకుంటున్నామని, ఈ శాంతి ప్రక్రియలో భారత్ వంటి బలమైన దేశం ఇచ్చే విలువైన అభిప్రాయాలను స్వాగతిస్తామని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌తో కూడా కేంద్ర మంత్రి జైశంకర్ భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతో పాటు, ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, అక్కడ శాంతి స్థాపన కోసం తీసుకోవాల్సిన చర్యలపై లోతుగా చర్చించారు. సైప్రస్ అధ్యక్షుడు ఇటీవల భారతదేశంలో పర్యటించిన సమయంలో కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాల అమలు పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపైనా ఇరువురు నేతలు ఈ సమావేశంలో సమీక్షించారు. పరస్పర ప్రయోజనకర అంశాలపై నిరంతరం ద్వైపాక్షిక చర్చలు కొనసాగించాలని భారత్, సైప్రస్ నిర్ణయించాయి.

# నిజాం పాలనలో తెలుగు సంస్కృతిని వికసింపజేసిన మహనీయుడు సురవరం

**-మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**
**-బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వైభవంగా సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంత్యుత్సవం**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 :**

నిజాం పాలనలో ప్రజలు తెలుగు మాట్లాడడానికే భయపడుతున్న రోజుల్లో గోల్కొండ పత్రికను స్థాపించిన సురవరం ప్రతాపరెడ్డి, తెలుగు సమాజం గర్వించదగిన మహనీయుడని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంత్యుత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నందిని సిధారెడ్డికి 'సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య పురస్కారం' ప్రదానం చేశారు. అలాగే 'జంట స్వరాలు', 'అపూర్వ భారతం' అనే పుస్తకాలను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగుజాతి అనగానే వైతాళికులుగా పేరొందిన కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావులతో పాటు సురవరం ప్రతాపరెడ్డి గుర్తుకొస్తారన్నారు. ఆంధ్రమహాసభ స్థాపనలో కీలకపాత్ర పోషించిన ప్రతాపరెడ్డి తెలుగు ప్రజల్లో గొప్ప చైతన్యం తీసుకొచ్చారని చెప్పారు. 'తెలంగాణలో కవులున్నారా..?' అని కొందరు ప్రశ్నించిన నాడు, 'గోల్కొండ కవుల సంచిక' ద్వారా చేతలతో సమాధానమిచ్చిన పరిశోధక చైతన్యశీలి సురవరం అని ప్రశంసించారు. ఆ రోజుల్లోనే ఆయన ఊరూరా తిరిగి 354 మంది తెలంగాణ కవుల వివరాలను సేకరించి ప్రచురించారని గుర్తుచేశారు. ఇదే సమయంలో మీడియా రంగంలో కొన్ని వర్గాల ప్రస్తుత ధోరణి ఆందోళనకరంగా ఉందన్న వెంకయ్యనాయుడు.. కొందరు బైట్స్ తీసుకొని వాటితో ఫైట్స్ పెడుతున్నారంటూ తనదైన శైలిలో చమత్కరించారు. తర్వాత తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, శాంతా వసంతా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ.. నిజాం పాలనా కాలంలో అణచివేతకు గురైన తెలుగు సంస్కృతిని దివిటీలా వికసింపజేసిన మహనీయుడు సురవరమని శ్లాఘించారు. ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్టు అధ్యక్షులు ఎల్లూరి శివారెడ్డి, కార్యదర్శి సురవరం పుష్పలతారెడ్డి, సురవరం కపిల్‌తో పాటు పలువురు కవులు, పరిశోధకులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ భూములకు చుక్కలు.. రాయదుర్గంలో ఎకరా రూ.237 కోట్లు!

**-టీజీఐఐసీ నిర్వహించిన ఈ-వేలంలో పాత రికార్డులన్నీ బద్దలు**
**-6.29 ఎకరాల ప్లాట్‌ను రూ.1,490.73 కోట్లకు దక్కించుకున్న గౌర వెంచర్స్**
**-రావిర్యాలలో గరిష్ఠంగా రూ.83,500 పలికిన చదరపు గజం భూమి ధర**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 :**

మహానగరంలో భూముల ధరలు ఆకాశాన్నంటాయి. నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో ఎకరం భూమి రూ.100 కోట్లు అంటేనే దేశమంతా ఆశ్చర్యపోగా.. గతేడాది అది రూ.177 కోట్లకు చేరి రికార్డు సృష్టించింది. ఇప్పుడు ఆ రికార్డులన్నీ కనుమరుగయ్యేలా ఏకంగా రూ.200 కోట్ల మార్కును దాటి సరికొత్త ఆల్ టైమ్ రికార్డు నమోదైంది. రాయదుర్గంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించిన ఈవేలంలో మునుపెన్నడూ లేనివిధంగా ఎకరా భూమి ఏకంగా రూ.237 కోట్లు పలికి చరిత్ర సృష్టించింది. రాయదుర్గం గ్రోత్ కారిడార్‌లోని సర్వే నంబరు 83/1లో గల 6.29 ఎకరాల బహుళ వినియోగ (మల్టీయూజ్) భూమికి టీజీఐఐసీ డిజిటల్ వేలం నిర్వహించింది. ఎకరాకు రూ.139 కోట్ల రిజర్వు ధరను నిర్ణయించగా.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ డెవలపర్లు, కార్పొరేట్ సంస్థలు పోటీపడ్డాయి. 'ఎంఎస్‌టీసీ' పోర్టల్ ద్వారా సాగిన ఈ వేలంలో ఊహించని రీతిలో బిడ్లు దాఖలవడంతో, మొత్తం ప్లాట్ రూ.1,490.73 కోట్ల భారీ ధరకు అమ్ముడైంది. హైదరాబాద్‌కే చెందిన గౌర వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ భూమిని దక్కించుకోగా.. జేఎల్ఎల్ సంస్థ దీనికి ప్రత్యేక సలహాదారుగా వ్యవహరించింది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాల మధ్య ఉండటంతో ఈ భూమికి మార్కెట్లో అసాధారణ డిమాండ్ ఏర్పడింది. గతంలో 2017లో ఇక్కడ ఎకరా ధర రూ.42.59 కోట్లు ఉండగా.. 2022 నాటికి కోకాపేట నియోపోలిస్‌లో రూ.100.75 కోట్లకు చేరింది. ఆ తర్వాత 2025 అక్టోబరులో రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరా రూ.177 కోట్లు పలికింది. ఇప్పుడు ఆ రికార్డులన్నింటినీ తిరగరాస్తూ పాన్‌మక్తా పరిధిలోని తాజా వేలంలో అత్యధికంగా రూ.237 కోట్లు పలికింది. ఈ స్పందనపై టీజీఐఐసీ ఎండీ కె.శశాంక హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది తెలంగాణపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. మరోవైపు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో, విమానాశ్రయానికి సమీపంలోని రావిర్యాలలో భూములకు రాష్ట్ర హౌసింగ్ బోర్డు ఈవేలం నిర్వహించింది. మహానగరం పరిధిలో భారీ వెంచర్లు చేపట్టడానికి అనువుగా ఉన్న ల్యాండ్ పార్సిళ్లకు డిమాండ్ భారీగా పెరిగింది. ఇక్కడ నిర్వహించిన వేలం పాటలో చదరపు గజం భూమి ధర గరిష్ఠంగా రూ.83,500 పలుకడం విశేషం. ఈ ప్రాంతంలో వెలువడిన రికార్డు ధరలు స్థిరాస్తి రంగంలో సరికొత్త చర్చకు దారితీశాయి. రావిర్యాలలో 1,000 నుంచి 13,500 చదరపు గజాల విస్తీర్ణంలోని నాలుగు భూములకు వేలం నిర్వహించగా.. మొత్తం రూ.140 కోట్ల ఆదాయం సమకూరినట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్ తెలిపారు. ఈ భూముల కోసం 17 సంస్థలు పోటీపడ్డాయి. ఇందులో ముఖ్యంగా 1,113 చదరపు గజాల ప్లాట్‌కు కనీస ధర రూ.26,000 నిర్ణయించగా, బిడ్డర్ల పోటీతో అది రూ.83,500కు చేరింది. అలాగే అదే ప్రాంతంలోని మరో 6,000 చదరపు గజాల భూమి చదరపు గజానికి రూ.62,500 చొప్పున అమ్ముడుపోయింది.

# ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

**-నల్గొండ, భద్రాద్రి, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఎఫెక్ట్**
**-కొనుగోలు కేంద్రాల్లో నీటిపాలైన వడ్లు, మక్కలు.. కళ్లముందే కొట్టుకుపోవడంతో రైతుల ఆందోళన**
**-పలు ప్రాంతాల్లో వర్షం కురిసినా.. రాష్ట్రంలో గరిష్ఠంగా 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదైన ఉష్ణోగ్రతలు**


**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 :**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ అకాల వర్షం కురిసింది. ముఖ్యంగా నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ తదితర జిల్లాల్లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం బీభత్సం సృష్టించింది. ఈ అకస్మాత్తు వానల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులు తీవ్ర పంట నష్టాన్ని చవిచూశారు. చేతికొచ్చిన పంట చేనులోనే నీటిపాలు కావడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అకాల వర్షాల ప్రభావం ధాన్యం కొనుగోలు కేంద్రాలపై తీవ్రంగా పడింది. ఐకేపీ కేంద్రాల్లో రైతులు విక్రయానికి ఉంచిన వడ్లు, మక్కలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఐకేపీ కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. ముఖ్యంగా నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, పెంబి మండలాలు, అలాగే కొమురంభీమ్ జిల్లాలోని కాగజ్‌నగర్, కౌటాల మండలాల్లో భారీ వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యమంతా తడిసిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒకవైపు రాష్ట్రంలో పలుచోట్ల అకాల వర్షాలు కురుస్తుండగా.. మరోవైపు ఎండల తీవ్రత కూడా కొనసాగుతోంది. వర్షం పడని పలు ప్రాంతాల్లో భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. అటు తీవ్రమైన ఉక్కపోత, ఎండలు.. ఇటు హఠాత్తుగా ముంచెత్తుతున్న అకాల వర్షాలతో రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# ఎన్టీఆర్ రాజకీయాలకు అతీతమైన జాతి స్ఫూర్తి

**-సీఎం రేవంత్‌రెడ్డి**
**-మైత్రీవనం చౌరస్తాలో వైభవంగా నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ**
**-కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల్లో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి ఉంటుందని వెల్లడి**
**-కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ముఖ్యమంత్రి**


**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 :**



కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా జాతి గర్వించదగ్గ నాయకుడు నందమూరి తారక రామారావు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలో మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఒక ముఖ్యమంత్రిగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన జీవితకాలం గుర్తుండిపోయే జ్ఞాపకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశచరిత్ర నుంచి ఎవరు స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతిరత్నాలను తలచుకోవాలని, అందులో ఒకరు ఎన్టీఆర్ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ తర్వాత మూడోతరంలో నీతి, నిజాయతీ, ఉక్కు సంకల్పం కలిగిన నాయకుడు ఎన్టీఆరేనని స్మరించుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఆవిష్కరించడంపై విమర్శలు చేసేవారికి ఇది కేవలం విగ్రహం మాత్రమే కాదు.. రాజకీయాలకు అతీతమైన స్ఫూర్తి అని సమాధానమిచ్చారు. బలహీన వర్గాల నాయకులు పాలకులుగా ఎదగడం వెనుక ఆయన సహకారం ఎంతో ఉందన్నారు. తెలంగాణకు తుమ్మల, మండవ, కడియం, మోత్కుపల్లి, జానారెడ్డిలాంటి ఎంతోమంది నాయకులను అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనని సీఎం గుర్తుచేశారు. భారాస అధినేత కేసీఆర్‌ను గుర్తించి రాజకీయ భిక్ష పెట్టింది కూడా ఆయనేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు అందిస్తున్న సన్నబియ్యం పథకం వెనుక నాడు ఎన్టీఆర్ తెచ్చిన రెండు రూపాయల కిలో బియ్యం పథకం స్ఫూర్తి ఉందని కొనియాడారు. ఆడబిడ్డలకు ఆస్తి హక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఎన్టీఆర్ వల్లే సాధ్యమయ్యాయన్నారు. చంద్రబాబు సైబరాబాద్‌ను అభివృద్ధి చేస్తే, తమ ప్రభుత్వం 50 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తోందని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ఉంటుందని చెప్పడానికి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణే ఒక తార్కాణమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా పాలన సాగిస్తున్నారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజాపాలన అందుతోందని చెప్పారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసి రాజకీయంగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించారని వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణ వేడుకలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావుతో పాటు ఎన్టీఆర్ కుమారులు రామకృష్ణ, మోహనకృష్ణ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, వేం నరేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, సినీ ప్రముఖులు మంచు మనోజ్, బోయపాటి శ్రీను, కమ్మ సంఘం నేతలు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రాజీనామా.. డీకే శివకుమార్‌కు లైన్ క్లియర్!

**-అధిష్ఠానం ఆదేశాలతో లోక్‌భవన్‌కు వెళ్లి రాజీనామా పత్రం సమర్పించిన ముఖ్యమంత్రి**
**-మతఛాందస శక్తులపై చివరి శ్వాస వరకు పోరాడతానని సిద్ధరామయ్య ప్రకటన**
**-ప్రమాణ స్వీకార ముహూర్తంపై డీకే కసరత్తు.. బెంగళూరు నుంచి ఢిల్లీకి చేరిన రాజకీయాలు**



**బెంగళూరు :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాంగ్రెస్ అధిష్ఠానం సూచనతో తన పదవికి రాజీనామా చేశారు. కొందరు మంత్రులు, అభిమానులు వద్దంటున్నా ఆయన వెనకడుగు వేయలేదు. గురువారం నాడు తన మంత్రివర్గ సహచరులకు అల్పాహార సమావేశం ఏర్పాటు చేసి, అందులోనే తాను రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. అనంతరం మధ్యాహ్నం 2:45 గంటలకు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రులతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో, ఆయన ప్రత్యేక కార్యదర్శి ప్రభుశంకర్‌కు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ధరామయ్య భావోద్వేగంగా వీడ్కోలు ప్రసంగం చేశారు. 21 ఏళ్ల క్రితం కాంగ్రెస్‌లో చేరిన తనకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. విపక్ష నేతగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేశానని గుర్తుచేసుకున్నారు. అధిష్ఠానం తనను రాజ్యసభకు ఆహ్వానించినా సున్నితంగా తిరస్కరించానని.. చివరి శ్వాస వరకు మతఛాందస శక్తులపై పోరాడుతూ రాజకీయాల్లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. తదుపరి సీఎం ఎవరనేది అధిష్ఠానం సూచన, సీఎల్పీ నిర్ణయం ప్రకారమే ఉంటుందన్నారు. మంత్రివర్గ సమావేశం ప్రారంభంలోనే డీకే శివకుమార్.. సిద్ధరామయ్యకు పాదాభివందనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకోవడం గమనార్హం. దీనితో తదుపరి ముఖ్యమంత్రి డీకేనే అన్న సంకేతాలు స్పష్టమయ్యాయి. ఈ సమావేశంలోనే డీకేను సీఎంగా ఉండాలని అధిష్ఠానం సూచించినట్లు సమాచారం. కొత్త నాయకుడికి అందరూ సహకరించాలని, పార్టీలో విభేదాలు వస్తే భాజపా దాన్ని అవకాశంగా తీసుకుంటుందని సిద్ధరామయ్య సహచరులకు సూచించారు. అనంతరం రాజీనామా వ్యవహారం ముగియడంతో సిద్ధరామయ్య, డీకే శివకుమార్, రణ్‌దీప్ సింగ్ వేర్వేరుగా ఢిల్లీకి పయనమయ్యారు. పాలనలో తాను ఎన్నడూ విలువలు, సిద్ధాంతాలపై రాజీ పడలేదని సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 90 శాతానికి పైగా నెరవేర్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ గ్యారంటీల వల్ల రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీస్తుందని ప్రధాని మోదీతో సహా ప్రతిపక్షాలు అంచనా వేసినా.. అది తప్పు అని నిరూపిస్తూ దేశ జీడీపీ కంటే మెరుగైన జీఎస్‌డీపీని నమోదు చేశామని వివరించారు. సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్ సీఎం కల దాదాపు సాకారమైనట్లే కనిపిస్తోంది. ఈ ప్రకటన రాగానే డీకే నివాసానికి మంత్రులు, ఆశావహులు క్యూ కట్టారు. డీకే సైతం తన వ్యక్తిగత పూజారిని పిలిపించి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం చూడాలని కోరారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే కాంగ్రెస్ అధిష్ఠానం కన్నడనాట నాయకత్వ మార్పుపై వేగంగా పావులు కదిపి, ఒక్క రోజులోనే వ్యవహారాన్ని చక్కబెట్టింది. ఎమ్మెల్యేల మద్దతు బలంగా ఉండటంతో తనను దిగిపొమ్మని అధిష్ఠానం అంత సులువుగా చెప్పదనుకున్న సిద్ధరామయ్య.. రాహుల్ గాంధీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో మారుమాట్లాడకుండా రాజీనామాకు అంగీకరించారు. అహింద, దళిత సీఎం కార్డులు ప్రయోగించి రేసులోకి రావాలని భావించిన డాక్టర్ జి.పరమేశ్వర్, హెచ్.సి.మహదేవప్ప, సతీశ్ జార్కిహొళి వంటి సీనియర్ నేతలు సైతం అధిష్ఠానం దూకుడుతో వెనక్కి తగ్గక తప్పలేదు.

# సవాల్ నిలబెట్టుకున్నాకే కాంగ్రెస్ ఓట్లు అడగాలి

**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**-20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామన్న పొంగులేటి సవాల్‌పై ప్రతిసవాల్**
**-హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించిన ఘనత భారాసదేనని స్పష్టీకరణ**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 28 :**

రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని గతంలో సవాల్ విసిరిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఆ సవాల్‌ను నిలబెట్టుకున్న తర్వాతే ప్రజలను ఓట్లు అడగాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రతిసవాల్ చేశారు. సవాళ్లు విసరడం, ఆ తర్వాత చేతులెత్తేయడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని, శపథాలు చేయడం మాని చేతనైతే ఆచరణలో చేసి చూపించాలని హితవు పలికారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై తనను ఉద్దేశించి మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ గురువారం ఒక ప్రకటనలో ఘాటుగా స్పందించారు. పేదల స్వగృహ స్వప్నాలను సాకారం చేసిన పార్టీ తమదేనని, డబ్బా ఇళ్లు కాకుండా పేదలకు ఆత్మగౌరవంతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించామని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ మహా నగరంలో ఏకంగా లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించిన ఘనత భారాస ప్రభుత్వానిదేనని, తాము కట్టిన ఒక్కో గృహం కాంగ్రెస్ ఇచ్చే 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వానికి చిత్తశుద్ధి, సత్తా ఉంటే అంతకు మించి హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూం గృహాలను కట్టి చూపించాలని డిమాండ్ చేశారు. తాము ఇళ్లు కట్టి లబ్ధిదారులకు అందిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఇళ్ల మీద బుల్డోజర్లు ఎక్కించిందని కేటీఆర్ మండిపడ్డారు. గత రెండున్నర ఏళ్ల కాలంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ఇళ్లు ఎన్ని? పడగొట్టిన ఇళ్లు ఎన్ని? అనే అంశంపై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్ని ప్రగల్భాలు పలికినా, ప్రజలను మభ్యపెట్టే డైవర్షన్లు చేసినా.. కాంగ్రెస్ చేసిన 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగడుతూనే ఉంటామని, ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్ల ఎగవేత ద్రోహంపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# ధాన్యం సేకరణపై బీజేపీ, బీఆర్ఎస్ లను నిలదీయాలి

**-డిప్యూటీ సీఎం భట్టి**
**-రాష్ట్రం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం ఎందుకు తీసుకోవడం లేదో బీజేపీ నేతలను రైతులు ప్రశ్నించాలి**
**-రెండేళ్లలోనే భారాస పదేళ్ల హయాం కంటే ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడి**
**-బోనకల్లు, కొడంగల్‌ను సంపూర్ణ సోలార్ మండలాలుగా తీర్చిదిద్దుతామని ప్రకటన**

**సిద్దిపేట టైమ్స్, ఖమ్మం, మే 28 :**

రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొంటున్న ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదో కల్లాల దారిపట్టిన భాజపా నాయకులను రైతులు నిలదీయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మద్దతు ధర ప్రకటించటంతో సరిపోదని, తాము కొన్న ధాన్యాన్ని బాధ్యతగా ఎఫ్‌సీఐ గోదాములకు తరలించాలని రెండేళ్లుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర మంత్రులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. మోడల్ సోలార్ గ్రామాల పథకంలో భాగంగా ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గార్లపాడులో రైతు పంటచేనులో వ్యవసాయ మోటారుకు ఏర్పాటుచేసిన 7.50 కిలోవాట్ల సౌర ప్లాంట్‌ను గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇటీవల రైతులు పండించిన 9,214 టన్నుల ధాన్యం తడిసినట్లు గుర్తిస్తే.. ప్రతి గింజను మద్దతు ధరకు కొని బాయిల్డ్ మిల్లులకు తరలించామని, కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి ఎందుకు ఖరీదు చేయటం లేదని ప్రశ్నించారు. పదేళ్ల భారాస హయాంలో కొన్న ధాన్యం కంటే తమ ప్రభుత్వం రెండేళ్లలోనే ఎక్కువ కొనిందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు కట్టకథలు అల్లి సొంతపత్రికలో కథనాలు రాయిస్తున్నారని మండిపడ్డారు. రూ.5వేల కోట్లతో మక్కలు కొనాలని ఆర్థికశాఖ మంత్రిగా తాను అనుమతి ఇచ్చానని, రాష్ట్ర ప్రభుత్వం కొనే ప్రతిగింజను తీసుకోకుండా భాజపా నాయకులు కల్లాల వద్దకు వస్తే తెలంగాణ రైతులు ఉద్యమిస్తారని హెచ్చరించారు. అధికారం పోయిందనే ఈర్ష్యతోనే భారాస నాయకులు ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో సీఎండీలు వరుణ్‌రెడ్డి, కృష్ణభాస్కర్, కలెక్టర్ దివాకర తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తోందని, మోడల్ సోలార్ గ్రామాల పథకంలో భాగంగా రూఫ్‌టాప్, వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు మోటార్లకు సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఉచిత విద్యుత్తు, పంట ఉత్పత్తులు పండించుకోవటంతో పాటు మిగులు విద్యుత్తు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. బోనకల్లు, కొడంగల్‌ను సంపూర్ణ సోలార్ మండలాలుగా తీర్చిదిద్దుతామని, అలాగే ఇందిరా మహిళాశక్తి సంఘాలకు 1,000 మెగావాట్ల ప్లాంట్లు ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. 202324లో పీక్ డిమాండ్ 15,000 మెగావాట్లు ఉంటే, గడిచిన రెండేళ్లలోనే అది రికార్డు స్థాయిలో 18,542 మెగావాట్లకు చేరుకుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సైతం

# కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం

- తడిచిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన
- బాయిల్డ్ మిల్లులకు తరలించేలా పటిష్ట చర్యలు
- 62103. రైతుల నుండి 2,85,054.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది
- 43,433 మంది రైతులకు 468.18
- కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది
- 30 కొనుగోలు కేంద్రాల్లో . కొనుగోలు ముగించడం జరిగింది
- జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సమస్యలపై 9391942254 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- రైతులకు. అండగా రాష్ట్ర ప్రభుత్వం.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 28**

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని జిల్లాల్లో ధాన్యం తడిసిన పరిస్థితులు నెలకొన్నప్పటికీ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేగంగా కొనుగోళ్లు నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిసిన సుమారు 04వేల క్వింటాళ్ల ధాన్యం బాయిల్డ్ మిల్లులకు తరలించామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అనుకొని పరిస్థితుల వర్షాలతో ధాన్యం తడిసినా, నిబంధనల ప్రకారం పరిశీలించి కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం రైతులకు అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62103. రైతుల నుండి 2,85,054.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.43,433 మంది రైతులకు 468.18 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 30 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతోందన్నారు. అవసరమైన చోట టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు, వేగవంతమైన రవాణా ఏర్పాట్లు కల్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన అన్ని ఏజెన్సీలు, సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌డీఓలు, డీసీఓలు, జీసీసీ ప్రతినిధులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వర్షాలు వచ్చే పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యానికి వర్షం వల్ల ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చోట టార్పాలిన్లతో కప్పి భద్రపరచాలని సూచించినట్లు పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులు సమీప కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు ధాన్యం కొనుగోలులో సమస్యలు, సందేహాల పరిష్కారం కోసం జిల్లా సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్/కంట్రోల్ రూం నంబర్. 9391942254 ను సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# రైతుల ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 28 ***

ఆరుగాలం కష్టపడి పండించిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి .శంకర్ అన్నారు. గురువారం నాడు మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు మరియు నందిగామ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రైతులు ధాన్యం తీసుకువచ్చి నెలరోజులవుతున్న కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రైతు నరకయాతన పడుతున్నారని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని అదనపు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి మాటలకు చేతలకు పొంతన లేదని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కొనుగోలు జరగడంలేదని అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో దాదాపు 500 మందికి పైగా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి రాగా ఇప్పటివరకు కేవలం 338 మంది రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేశారని ఇంకా 120 మంది రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు ఎదురుచూపులు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా అదనపు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అదనపు ఏర్పాట్లు చేయలేదన్నారు. 500 మంది రైతులకు కేవలం 25 తార్పాలిన్ కవర్లను మాత్రమే ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ఒక రైతు కిరాయికి 5 కవర్లను తీసుకుంటే రోజుకు ఒక్కొక్క కవర్కు20 చొప్పున దాదాపు నెలవుకు 3000 రూపాయలకు పైగా కవర్ ల కిరాయి చెల్లించాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారని శంకర్ తెలిపారు. ప్రతి బస్తాకు రెండుకిలోల వరకు తరుగు తీస్తూ రైస్ మిల్లర్ల వ్యాపారులు రైతుల నుండి దోచుకుంటున్నారని ఆరోపించారు. ధాన్యాన్ని దించుకోకుండా తరుగు తీస్తు రైతులను ఇబ్బందులపాలు చేస్తున్న రైస్ మిల్లను సీజ్ చేసి జరిమానావిధించాలని కోరారు.



యుద్ధ ప్రాతిపదికన కళ్ళల్లో ఉన్న ధాన్యము తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ రైతులు శ్రీనివాస్ ,బాలయ్య శ్రీశైలం ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఈడి దాడుల పట్ల నిరసన

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇంటిపై ఈడి దాడులను ఖండిస్తూ గురువారం సిపిఎం మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల పట్టణ కార్యదర్శులు బండకింది అరుణ్, రాళ్ల బండి నాగరాజులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రాన్ని అత్యంత పారదర్శకంగా నిజాయితీగా అభివృద్ధి చేసిన విజయన్ అద్దెకుంటున్న ఇంటిపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు సోదాలు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం జరిపిన కక్షపూరితమైన దాడి అని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తరువాత ప్రతిపక్షాలపై కేంద్ర ప్రభుత్వం దాడులు తీవ్రతరం చేసిందని ప్రశ్నించే గొంతుకలపై దాడులు జరపడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సీపీఎం పై కక్ష ధోరణి మానుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ దాడులను అన్ని వర్గాలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి, రాళ్ళబండి భాస్కర్, బోయిని మల్లేశం, బొంగోని భాస్కర్, తుప్పతి రాజు, నంగి మైసయ్య, బియ్య సిద్ధులు, కాటం రాములు తదితరులు పాల్గొన్నారు.



# 24 గంటల్లో దొంగతనం కేసులు చేదించిన పోలీసులు...

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 28 ***

మెదక్ జిల్లా రామాయంపేట బస్ స్టేషన్ లో బుధవారం జరిగిన దొంగతనం కేసు ను 24 గంటల సమయంలో చేధించిన రామాయంపేట పోలీసులు. కర్ణాటక రాష్ట్ర నికి చెందిన ఇద్దరు మహిళ నిందితులను అరెస్ట్ చేసి రిమాండు కు తరలించారు. చోరీ అయిన 4.9 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. ఈ సందర్భంగా రామాయంపేట సి ఐ సైదా నాయక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర బీదర్ జిల్లా గుల్బర్గా కు చెందిన శ్వేత కాలే ( 23), శిల్పా వేలు (20) నిందితులనలను అరెస్ట్ చేసి రిమాండు తరలిస్తున్నారని తెలిపారు . కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించిన SI బాలరాజు, పోలీస్ సిబ్బందిని అభినందించారు. మహిళలు అప్రమత్తంగా ఉండాలి. సిఐ. సైదా దూర ప్రయాణాలు ప్రయాణించేటప్పుడు మహిళలు అప్రమత్తతో మెలగాలని రామాయంపేట సిఐ సైదా సూచించారు. గురువారం నాడు ఆయన సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసాలు కొత్త పుంతలు తొక్కుతున్న వేళ నేరగాళ్లు బస్సులు ఎక్కేటప్పుడు మహిళల నుండి విలువైన బంగారు నగలు కాజేస్తున్న నేపథ్యంలో మహిళలు తమ వెంబడి విలువైన బంగారు ఆభరణాలు తమ లగేజ్ బ్యాగుల్లో ఉంచుకో రాదని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళ నేరస్తులు మహిళలతో కలిసిపోయి చోరీలకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగు చూపుతున్న నేపథ్యంలో మహిళలు బస్సులలో ప్రయాణించేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. రామాయంపేట బస్ స్టాండ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన సుద్దాల దేవలక్ష్మి అనే మహిళ బస్సు ఎక్కుతున్నప్పుడు ఇద్దరు మహిళ దొంగలు ఆమె బ్యాగ్ నుండి బంగారు నగలు కాజేసిన ఘటనలో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా మహిళా దొంగలను 24 గంటల్లోపే అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు.








# ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే జిఎంఆర్ పండుగ శుభాకాంక్షలు

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈవి వెహికల్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండల కేంద్రంలో గురువారం ఆర్ ఆర్ కె మోటార్స్ ఈవి షోరూంను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యాజమాన్యానికి ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాలమూరు జిల్లాలో ఘనంగా బక్రీద్ వేడుకలు

-ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లాలో గురువారం బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. గద్వాల, నారాయణపేట, నాగర్ కర్నూల్, ప్రతి ఏడాది ముస్లిం సోదరులు రంజాన్, బక్రీద్ పండుగలను సాంప్రదాయ రీతిలో భక్తశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే బక్రీద్ పండుగ వేడుకలను సాప్రదాయ రీతిలో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ సమీపంలోనున్న ప్రార్థన స్థలాలైనా ఈద్గాల వద్దకు నూతన వస్త్రాలు ధరించి ఊరేగింపుగా వెళ్లి రెండు రకాతుల ప్రత్యేక నమాజ్ చదివి తమ యోగ క్షేమాల కోసం ముస్లిం సోదరులు ఆ దేవుడ్ని వేడుకున్నారు. అనంతరం ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్దకు ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇండ్ల వద్దకు వచ్చి ముస్లిం సోదరులు పండుగ సందర్భంగా ప్రత్యేకంగా చేసిన తీపి వంటకాలను ఆరగించారు. దైవ మార్గంలో పొట్టేళ్లను బలి ఇచ్చి వాటి మాంసాన్ని మూడు భాగాలుగా చేసి పంపిణీ చేశారు.

# రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

వ్యవసాయమే జీవనాధారంగా కాలం గడుపుతున్న రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జ్ శివ గారి అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు పడి మార్కెట్ లో పోసిన మొక్కజొన్న, వడ్లు తడిసి రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు వారి వద్దకు వెళ్లి కనీసం వారి సమస్యలు అడిగి తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతుల బాధలు తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలు చేస్తుంటే వారిని అవహేళన చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనక పోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించడం వల్ల రైతులు బాధపడుతున్నారని అన్నారు. రెండు ప్రభుత్వాలు ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ రైతులను పట్టించుకోకపోగా ఒక ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు తోపాటు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ మరొక ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎరువులు వడ్ల కొనుగోళ్లకు ఏనాడు ఇబ్బంది కలగలేదని కాళేశ్వరం జలాలతో బంగారం లాంటి పంటలు పండిస్తే నేడు కొనేవారు కరువయ్యారని అన్నారు. రోహిణి కార్తి వచ్చేనాటికి వడ్ల కొనుగోలు పూర్తయి రైతులు నిమ్మలంగా ఉండేవారని కానీ నేడు కొత్త విధానాలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి మంత్రులు స్పందించి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి యుద్ధప్రాతిపదికన కొనుగోలు పూర్తి చేయాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రకరకాల చార్జీల పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వ్యాటును తగ్గించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఇసుక తవ్వకాలను రవాణాను ఆపివేసి వడ్ల రవాణాకు లారీలను ఉపయోగించుకోవాలని హితవు పలికారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు వెంటనే పంపిణీ చేయాలి

- లబ్ధిదారుల బాధలను ప్రభుత్వం గుర్తించాలి
- 15 రోజుల్లో చెక్కులు ఇవ్వకపోతే ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా
- సిపిఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి డిమాండ్

**సిద్దిపేట్ టైమ్స్,జగదేవపూర్, ప్రతినిధి -**



గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 400 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులు పంపిణీకి సిద్ధంగా ఉన్నప్పటికీ, సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు అందించకపోవడం బాధాకరమని సిపిఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి విమర్శించారు. జగదేవపూర్ మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ ప్రజల్లోకి రాకపోవడం, అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కూడా ఈ సమస్యపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. చెక్కుల పంపిణీపై రెండు ప్రధాన పార్టీల నాయకులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు.ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి కళ్యాణ లక్ష్మి సహాయం కోసం ఎదురు చూస్తున్న వందలాది పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. రాజకీయ పంతాలు, పరస్పర విమర్శల మధ్య పేద ప్రజలు నలిగిపోవడం సమంజసం కాదన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎట్టి పరిస్థితుల్లోనైనా 15 రోజులలోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అర్హులైన లబ్ధిదారులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రజలకు అసౌకర్యం కలిగించే పరిస్థితులు తీసుకురాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులను ఆదుకోవాలని కోరారు.





# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 28 ***

నిజాంపేట మండల వ్యాప్తంగా గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా లో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.ఈ మేరకు మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం మత పెద్ద జనాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ ను కొలుస్తామన్నారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం కులస్తులు మైనోద్దీన్, ఏక్బాల్,ఇబ్రహీం,మాజీ కోఆప్షన్ అబ్దుల్ అజీజ్ ,నసీరుద్దీన్, అజ్గర్,తలహా,సిద్ధిక్,బాబు మియా, షాదుల్లా,ఖలీల్, అజీజ్, రఫిక్, హుస్సేన్,రియాజ్, ఫిరోజ్ ,పాషా భాయ్,తదితరులు పాల్గొన్నారు.

# బరువెక్కిన హృదయాలతో మృతులకు అంతిమ వీడ్కోలు

**-శోకసంద్రంలో డోకూర్**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం అప్పుల బాధ భరించలేక ఈనెల 26న అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. మృతిచెందిన ఓకే కుటుంబంలోని నలుగురు మృతులకు బుధవారం రాత్రి గ్రామస్తులు బరువెక్కిన హృదయాలతో వీడ్కోలు పలికారు. గ్రామ స్మశాన వాటికలో అంతిమ సంస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని సలికేలపురంలో దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన గంగుల నర్సిములు (40) తన భార్య పిల్లలతో కలసి సలికేలపురం శివారులో ఓ మామిడి తోటను లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్నారు. అక్కడ తన భార్య ఎల్లమ్మ (36), కుమారుడు సాయి నిహాల్ (15), కూతురు సాహితీ శ్రీ (13)లతో కలిసి తోటలోనే ఉన్న ఓ ఇంటిలో గంగుల నర్సిములు ఉంటున్నారు. ఈ క్రమంలో వ్యాపారం కోసం కొన్ని లక్షల రూపాయల అప్పును గంగుల నర్సిములు చేయాల్సి వచ్చింది. అయితే అప్పుల బాధ ఎక్కువ కావడంతో నర్సిములు తన భార్య, కొడుకు, కూతురులను అక్కడే ఉన్న నీటి సంపులో కాళ్లు చేతులు కట్టేసి అక్కడే ఉన్న లోపే నా సంపులో పడేశాడు. ఆ తర్వాత ఈ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఇంట్లో అందర్నీ చంపేశాను.. తాను కూడా ఉరి వేసుకుంటున్నాను.. అని చెప్పి తాను కూడా అక్కడే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అయితే పోస్టుమార్టం అనంతరం మృతుల మృతదేహాలను వారి స్వగ్రామమైన డోకూర్ గ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఓకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులను ఒకేసారి స్మశాన వాటికకు తీసుకెళ్లడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. మృతుల అంత్యక్రియలకు గ్రామస్తులంతా ఒక్కసారిగా తరలివచ్చారు. మృతులను ఒకరు పక్కనే ఒకరిని ఖననం చేశారు. ఈ దృశ్యం చూపర్లను ఎంతగానో కలిసివేసింది. ఒకేసారి ఒక కుటుంబం మృతి చెందడాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుల కుటుంబ సభ్యులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు.



# వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 28**

వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గోడౌన్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం కొల్చారం మండల వరిగుంతం గ్రామంలోని గోడౌను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు , నిల్వ కోసం ఏర్పాటు చేసిన గిడ్డంగిని పరిశీలించారు.సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగిలో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. గిడ్డంగిలోని నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు ,భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరగాలని, లారీలను, లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, అన్లోడింగ్ ఆలస్యం జరగకుండా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్లోడింగ్ లో హమాలీని షిఫ్ట్ ల ప్రకారం పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అన్నపూర్ణాదేవి సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

ద్వాదశి గురువారం రోజున శ్రీ అన్నపూర్ణాదేవి సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తడక లింగమూర్తి గుప్తా, ప్రధాన కార్యదర్శి షేరి బాల నారాయణ గుప్తాలు మాట్లాడుతూ ద్వాదశి రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. అన్నదానం అంటేనే ఏ బంధము లేని వారిని భగవంతునిగా భావించి చేసే సత్కార్యమని అన్నారు. అన్నదానం జరిగే చోటుకు పేదవారి రూపంలో భగవంతుడు వస్తాడని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి ద్వాదశి రోజున వైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం ఆత్మసంతృప్తి కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో ఏదో ఒక రూపంలో దానాలు చేయాలని ఇలాంటి కార్యక్రమాల వల్ల మానవతా విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పీఆర్వో దిడిగం నరసింహులు, కోశాధికారులు ఐత రాంప్రకాష్, బచ్చు రమేష్ తోపాటు కమిటీ నిర్వాహకులు, వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ సందర్భంగా ఈద్గాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

- నవాబ్‌పేట్, గాంధీనగర్ ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 28**

బక్రీద్ పండుగ సందర్భంగా మెదక్ పట్టణంలోని నవాబ్‌పేట్, గాంధీనగర్ ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పరిశీలించారు. పండుగ ప్రశాంత వాతావరణంలో జరగాలని పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నవాబ్‌పేట్ ఈద్గా వద్ద అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఈద్గాల పరిసర ప్రాంతాల్లో పోలీసు పికెటింగ్, మొబైల్ పెట్రోలింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు చెప్పారు. పండుగ సందర్భంగా ప్రజలు పరస్పర సహకారంతో శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ కోరారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు సిబ్బందికి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రజలు నిర్భయంగా పండుగ జరుపుకునేలా పోలీసు శాఖ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు మహేష్, సందీప్ రెడ్డి, ఎసై లు సిబ్బంది ఉన్నారు.







# భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాల పండుగ

**దౌల్తాబాద్, మే 28 (సిద్దిపేట టైమ్స్):**

రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో గ్రామదేవత పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించిన బోనాలను తలపై ఎత్తుకుని ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తులు పూనకంతో భక్తులను ఆకట్టుకోగా, దప్పు చప్పుళ్లు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, సంప్రదాయ కళారూపాలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గ్రామ వీధులన్నీ భక్తి గీతాలతో మార్మోగిపోగా, యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో గ్రామానికి సుఖశాంతులు, పంటలు సమృద్ధిగా కలగాలని గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. బోనాల ఊరేగింపుతో వీరారెడ్డిపల్లి గ్రామం మొత్తం పండుగ శోభను సంతరించుకుంది.











## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు వెళ్లి తమ యోగక్షేమాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక నమాజ్ అనంతరం ప్రతి ఒక్కరిని ఆలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తమ ఇండ్లకు వద్దకు వచ్చి తిప్పి వంటకాలు ఆరాధించారు. ఈద్గాల వద్దకు నాయకులు ప్రజాప్రతినిధులు వచ్చి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో గురువారం బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను గ్రామం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అలాగే కౌకుంట్ల, చౌదర్పల్లి, దేవరకద్ర లలో కూడా ముస్లిం సోదరుడు బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.



# 5 బహిరంగ సభను విజయవంతం చేయాలి

*** బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల నాయకులు గూని నందు**

**దౌల్తాబాద్, మే 28 (సిద్దిపేట టైమ్స్):**

సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని జేఏసీ మండల నాయకులు గూని నందు పిలుపునిచ్చారు.ధర్మ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతుతో “ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా” అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సభకు సంబంధించిన కరపత్రాలను గురువారం రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి, దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్, సూరంపల్లి గ్రామాల్లో జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూని నందు మాట్లాడుతూ రాష్ట్రంలో కులాల జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి, సంపద, పరిశ్రమలు, రాజకీయాలు సహా సమస్త రంగాల్లో అట్టడుగు వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం, హక్కులు దక్కేలా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. జూన్ 5న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణంలో జరిగే ఈ బహిరంగ సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు, బాలకృష్ణ, కరుణాకర్, స్వామి, కార్తీక్, భాను, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రవణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం...

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 28 ***

నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన బక్కొల్ల దేవుని కొమరయ్య (70) అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామ సర్పంచ్ కనకరాజు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్,వార్డు సభ్యులు నవీన్, కుంట నర్సింలు, బొజ్జ స్వామి, రాజ్యం,సత్యనారాయణ, స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- బిఆర్ఎస్ నాయకులు దాచారం కనకయ్య**

**సిద్దిపేట టైమ్స్,జగదేవపూర్,ప్రతినిధి -**



ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం ఎండనక వాననక కష్టపడి రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయి, కొనుగోలు కాక కళ్లముందే నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వడ్లను రోజుల తరబడి కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నెలల తరబడి ధాన్యాన్ని తరలించకుండా నిర్లక్ష్యం చేయడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. చేతికి అందిన పంట అమ్ముకునే పరిస్థితి లేక రైతులు అరిగోస పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు రైతులను నిరాశకు గురిచేస్తోందని మండిపడ్డారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. వర్షాకాలం సమీపిస్తున్నా రోడ్లపై ఉన్న ధాన్యం కుప్పలను కొనుగోలు చేసే చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఆరుకాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునే విషయంలో ఇంత జాప్యం ఎందుకని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇటువంటి ఇబ్బందులు ఎదురుకాలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

చేర్యాల కొమురవెల్లి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో గురువారం ఈదుల్ అజ్హా ( బక్రీద్) పండుగ వేడుకలను ముస్లిం మైనారిటీ లు ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల పట్టణంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడు సలీం ఖురేషి, కార్యదర్శి కాజా మీరా మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఏర్పాట్లు చేయగా ఉదయం 8 గంటలకు ముస్లిం మైనారిటీ సోదరులు నమాజ్ నిర్వహించి దేశ ప్రజల శాంతి సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు జరిపి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాలనరసయ్య, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, కౌన్సిలర్లు బబ్లు, షరీఫా కాజా లు హాజరై బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర భావంతో ప్రతి సంవత్సరం శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు ఇక్బాల్ బాగన్, షర్ఫుద్దీన్, తాహిర్, తన్వీర్, ఫయామ్ ఖురేషి, బడే మియా, ముఖీమ్, అసద్, రఫత్ మోసిన్, సలీం, ఇమ్ము, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శుక్రవారం నియోజకవర్గం లోని ఆయా మండలాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9:30 గంటలకు చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ లో చిన్నచింత కుంట మండలానికి చెందిన కళ్యాణ,లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ లబ్ధిదారులకు అందజేయనున్నారు. అలాగే సాయంత్రం 4 గంటలకు దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కో ఆప్షన్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొంటారు. అనంతరం అక్కడ కూడా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేయనున్నారు. కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## నేడు దేవరకద్రలో కొలువుదీరనున్న కోఆప్షన్లు

**-హాజరుకానున్న ఎమ్మెల్యే జిఎంఆర్**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీలో శుక్రవారం కోఆప్షన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేవరకద్ర మున్సిపాలిటీగా ఏర్పాటైన తర్వాత మున్సిపాలిటీలో కోఆప్షన్లను నియమించడం ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఎట్టకేలకు దేవరకద్ర మున్సిపాలిటీలో కోఆప్షన్లు కొలువుదీరనున్నారు. కో ఆప్షన్ పదవుల కోసం చాలామంది ఆశావాహులు ఆశపడ్డారు. కానీ ఆ అదృష్టం ఎవరిని వివరిస్తుందో వేచి చూడాల్సిందే.



## ఝూన్సీ లింగాపూర్ ఘనంగా పోలేరమ్మ జాతర

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 28**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝూన్సీ లింగాపూర్ గ్రామంలో పోలేరమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పోలేరమ్మ దేవాలయం 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని గ్రామంలో బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. బోనాల ఊరేగింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, కంట రెడ్డి తిరుపతిరెడ్డి, అమ్మవారికి బోనం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బనప్ప గారి నర్సారెడ్డి, శ్యామ్ రెడ్డి, బిక్షపతి, మల్లారెడ్డి, మధ్యల రమేష్,బాసం శీను, నవత్ మహేష్,గుడాల లింగం రెడ్డమైన నరేష్,మార్కు సతీష్,పోచమ్మల అశోక్ ఎరుపుల ప్రసాద్ మద్దూర్,భాను,ఎండి సల్మాన్,మెట్టు గణేష్, దోమకొండ భాను, రమణ, మెట్టు అజయ్, పాల్గొన్నారు

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 28**



ముస్లిం సోదరులకు త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీక బక్రీద్ (ఈద్‌ఉల్‌అజ్హా) గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకుని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముస్లిం సోదరీ సోదరీమణులకు. ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు..తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. . అల్లా ఆశీస్సులతో ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి, సుఖసంతోషాలతో అష్టశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరారు.

## 5 బహిరంగ సభను విజయవంతం చేయాలి



*** బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల నాయకులు గూని నందు**

**దౌల్తాబాద్, మే 28 (సిద్దిపేట టైమ్స్):**

సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని జేఏసీ మండల నాయకులు గూని నందు పిలుపునిచ్చారు. ధర్మ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతుతో "ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సభకు సంబంధించిన కరపత్రాలను గురువారం రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి, దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్, సూరంపల్లి గ్రామాల్లో జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూని నందు మాట్లాడుతూ రాష్ట్రంలో కులాల జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి, సంపద, పరిశ్రమలు, రాజకీయాలు సహా సమస్త రంగాల్లో అట్టడుగు వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం, హక్కులు దక్కేలా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. జూన్ 5న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణంలో జరిగే ఈ బహిరంగ సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు, బాలకృష్ణ, కరుణాకర్, స్వామి, కార్తీక్, భాను, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రవణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న ప్రశాంత్ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

అస్సాం రాష్ట్రంలోని గౌహతి నగరానికి సమీపంలో నీలాచల్ కొండలపై వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కామాఖ్య అమ్మవారిని గురువారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు.







# ఘోర రోడ్డు ప్రమాదం చల్మెడ వాసి దుర్మరణం

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 28**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి పై ఆద్య గ్రాండ్ వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన వంగరి వెంకటనారాయణ అనే వ్యక్తి నర్సింగ్ మండల కేంద్రంలో బీడీ కార్ఖానాలో టేక్‌దార్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల నిర్వహణలో భాగంగా గురువారం నాడు నార్సింగ్ మండల కేంద్రంలో విధులు నిర్వర్తించి తన స్వగ్రామమైన చల్మెడ కు గురువారం తిరిగి వెళుతుండగా ఎన్హెచ్ 44 రహదారిపై ఆధ్యా గ్రాండ్ వద్ద రామాయంపేట వైపు రోడ్డు క్రాస్ చేస్తున్న నేపథ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు స్పందించి 108 వాహనంలో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో తూప్రాన్ సమీపంలోకి చేరుకోగానే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకున్న బంధువులు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వంగరి వెంకటనారాయణ మృతితో చల్మెడ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి





# పెద్దమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

*** మచిన్‌పల్లి పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో * కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**దౌల్తాబాద్, మే 28 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ మండలం మచిన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్దమ్మ తల్లి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మచిన్‌పల్లి గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు, ఉమ్మడి దౌల్తాబాద్‌రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సర్పంచ్ అనురాధ రమేష్, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పట సుధాకర్ ముదిరాజ్, నాయకులు దుర్గా ప్రసాద్, సిద్ధ గౌడ్ బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేశ్, దుద్దెడ స్వామి, శివలింగం, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# దమ్ముంటే ధాన్యం కొనండి...

**- రైతులంటే సోయిలేని కాంగ్రెస్ ప్రభుత్వం...**
**- ఋణమాఫీ సగం... మూడు రైతు బందులు ఏగొట్టిండ్రు..**
**- ఎరువుల కొరకు లైన్లో నిలబెట్టారు.. ధాన్యం కొనమంటే వడ్ల కుప్పల దగ్గరనే చంపుతున్నారు..**
**- అకాల వర్షా లతో రైతులు ఆగమైతుంటే హరీష్ రావు భరోసా కల్పిస్తున్నారు.**
**- కాంగ్రెస్ నాయకులు... హరీష్ రావు ప్రశ్నిస్తే లీడర్లు అవుతామనుకుంటుర్రు?**
**- హరీష్ రావుపై నోరుజారితే సహించేది లేదు.**
**- కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన బీఆర్ఎస్ నాయకులు..**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 28**

రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోలేక రోజుల తరబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్యలు డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్ద అయితే... ఒక బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా హరీష్ రావు గారు స్పందించి రైతులకు భరోసా కల్పిస్తున్నారు, సిద్దిపేటలో ఏ చిన్న సమస్య వచ్చినా స్పందించే గుణం హరీష్ రావు అలవాటు పరుచుకున్నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో... పండించిన పంట అమ్ముకునేందుకు రైతులు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది కాంగ్రెస్ కు పరిపాలనదక్షిత లేకపోవడం వల్ల నెల రోజుల రైతుల విలువైన సమయాన్ని వృధా అయ్యింది, ఇప్పటికి ఈ జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం మరో లక్ష టన్నుల ధాన్యం కొనాల్సి ఉంది సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ చిల్లర నాయకులుగా తయారయ్యారు, హరీష్ రావు గారిని విమర్శిస్తే పెద్ద లీడర్లమైతామని భ్రమలో ఉన్నారు. హరీష్ రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని, ఆయన మీద నోరు జారితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు కామన్ శ్రీనివాస్, pacs చైర్మన్ లు కోల రమేష్ గౌడ్, కనకరాజు, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి, కీసరి పాపయ్య, ఆంజనేయులు, పరుశరాములు, లక్ష్మారెడ్డి, రెడ్డి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, రాజశేఖర్ రెడ్డి భానులు పాల్గొన్నారు.






# రాయపోల్ మండలంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**దౌల్తాబాద్, మే 28 (సిద్దిపేట టైమ్స్):**
ఇస్లాం మతంలోని ముఖ్యమైన పండుగలలో ఒకటైన బక్రీద్ (ఈద్ ఉల్ అదా) పండుగను రాయపోల్ మండల కేంద్రంతో పాటు సయ్యద్ నగర్, మంతూర్ తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న ముస్లింలు ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల ఐక్యత నెలకొనాలని ప్రార్థనలు చేశారు.నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లాహ్ ఆజ్ఞకు లోబడి ప్రవక్త ఇబ్రాహీం తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడిన సంఘటనను స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. మనిషిలో సేవాభావం, దానధర్మాలు, పరస్పర ప్రేమాభిమానాలు పెంపొందించాలని ఈ పండుగ సందేశం ఇస్తుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేయడం, పేదలకు ఆహారం పంచడం బక్రీద్ ప్రత్యేకతగా నిలుస్తుందని పేర్కొన్నారు.పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాల్లో ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి బంధుమిత్రులకు విందులు ఇచ్చారు. చిన్నా పెద్దా అందరూ కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా సందడి చేశారు. మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

# చెట్ల నర్సంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నాం - సర్పంచ్ దుబాషి లక్ష్మీ






**మహిళా సర్పంచ్‌లకు మార్గదర్శకంగా గ్రామ అభివృద్ధి నమూనా**
**దౌల్తాబాద్, మే 28 (సిద్దిపేట టైమ్స్):**
మండల పరిధిలోని చెట్ల నర్సంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ తెలిపారు. గ్రామ ప్రజల భాగస్వామ్యమే అభివృద్ధికి బలం అని పేర్కొంటూ, ప్రతి పథకాన్ని పారదర్శకంగా, దశలవారీగా అమలు చేస్తున్నామని ఆమె వివరించారు.గ్రామంలో సామాజిక మార్పు దిశగా కీలక నిర్ణయంగా మద్యపాన నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా క్రీడలు, అవగాహన కార్యక్రమాలు, గ్రామస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. "గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదు...సమాజంలో మార్పు తీసుకురావడం కూడా ముఖ్యమే" అని ఆమె పేర్కొన్నారు.వసతి రంగంలో గ్రామానికి ప్రభుత్వం ద్వారా 13 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు పంచాయతీ తరపున ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టిన తెలిపారు. అదనంగా ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం ద్వారా గ్రామ రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయని చెప్పారు. మరో రూ.15 లక్షలతో అదనపు సీసీ రోడ్ల అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామంలోని రైతులకు నీటి సమస్య లేకుండా తన స్వంత నిధులతో రెండు చెరువులు, ఒక కుంటను రంగనాయక్ సాగర్ కాలువ నీటితో నింపించినట్లు సర్పంచ్ తెలిపారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గాయని చెప్పారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది" అనే భావనతో ముందుకు సాగుతున్నామని ఆమె అన్నారు.విద్య, పారిశుద్ధ్య రంగాల్లో కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ పాఠశాల భవనం, పంచాయతీ కార్యాలయానికి రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దామని చెప్పారు. అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించినట్లు వెల్లడించారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అత్యవసరమని ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో మహిళా సర్పంచ్‌ల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని దుబాషి లక్ష్మీ అభిప్రాయపడ్డారు. "ప్రతి మహిళా సర్పంచ్ తన గ్రామాన్ని ఒక నమూనాగా తీర్చిదిద్దితే రాష్ట్రస్థాయిలో గ్రామాభివృద్ధి వేగవంతమవుతుంది" అని ఆమె సూచించారు. ప్రభుత్వ సహకారం కొనసాగితే చెట్ల నర్సంపల్లి గ్రామాన్ని జిల్లాలోనే కాకుండా రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు.




# రైతుల మేలుకోసమే ప్రభుత్వం ఆరాటం

**- ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి గారి చొరవతో ప్రత్యేక గిడ్డంగి కేటాయిపు,,,**
**- నంగునూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి,,,**
**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 28**
వడ్ల కొనుగోళ్ల విషయం లో రైతుల మేలుకోసమే ప్రభుత్వం ఆరాటపడుతుందని నంగునూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలియజేశారు. గురువారం సిద్దన్నపేట మార్కెట్ యార్డులో గల ధాన్యగారంలో వడ్లు నిల్వ చేస్తున్న సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు.మండలం లో రైస్ మిల్లులలో వడ్లు నిండిపోయినందున ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంటస్వామి గారి ఆదేశాలతో సిద్దన్నపేట మార్కెట్ యార్డ్ లో పాక్స్ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా సిద్దన్నపేటలో గల ధాన్యాగరంలో నిల్వస్తుందని పేర్కొన్నారు.మండలంలో ఈ సారి అధికంగా ధాన్యం పండినందున అదనంగా గోదాముల నిల్వ చెస్తున్నట్టు పేర్కొన్నారు.కొనుగోలు సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందన్నారు.ఇంకా అవసమానుకుంటే నంగునూర్,పాలమాకుల,



గట్లమల్యాల గ్రామాలలో గలరగిడ్డంగులను కూడా వినియోగిస్తామని తెలియజేశారు.ఈసారి మండలం వడ్ల పంట దిగుబడి గణనీయంగాపెరిగిందన్నారు. పంట దిగుబడిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అదనపు గిడ్డంగుల సామర్థ్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు,ఆడెపు లావణ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖరరెడ్డి,pacs సిబ్బంది రాజి రెడ్డి, బాలయ్య, మార్కెట్ కమిటీ సిబ్బంది రాజి రెడ్డి,రైతులు హమాలీలు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు 50 శాతం సబ్సిడీపై పంపిణీ

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేశ్**
**దౌల్తాబాద్, మే 28 (సిద్దిపేట టైమ్స్):**



రైతులు భూమి సారాన్ని పెంచుకొని అధిక దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు రాయపోల్ మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేశ్ తెలిపారు. శుక్రవారం నుంచి రాయపోల్ మండల పరిధిలో జనుము, జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుందని ఆయన వెల్లడించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఆయన, విత్తనాలు పొందేందుకు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో తమకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి రైతు వేదికలలో పర్మిట్ తీసుకోవాలని తెలిపారు. అనంతరం రాయపోల్ ఆగ్రో రైతు సేవా కేంద్రాలలో విత్తనాలు అందజేయబడతాయని పేర్కొన్నారు. సబ్సిడీ అనంతరం రైతులు చెల్లించాల్సిన ధరలను కూడా ఆయన వెల్లడించారు. జనుము 40 కిలోల బ్యాగ్ ధర రూ.3,110 కాగా, జీలుగు 30 కిలోల బ్యాగ్ ధర రూ.2,452.50గా నిర్ణయించినట్లు తెలిపారు.పచ్చిరొట్ట ఎరువుల వినియోగం ద్వారా భూమిలో సేంద్రియ పదార్థం పెరగడంతో పాటు నేల సారవంతత మెరుగుపడుతుందని, రసాయన ఎరువుల వినియోగం తగ్గి పంటల దిగుబడులు మెరుగవుతాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ముందుగానే పర్మిట్లు తీసుకొని విత్తనాలు పొందాలని ఏవో ఆర్. నరేశ్ సూచించారు.



# గుండారంలో రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**సిదిపేట్ టైమ్స్ బెజ్జంకి**
బెజ్జంకి మండలం గుండారం గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వడ్లు పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంటనే రైతుల వడ్లను కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే లారీల ద్వారా తరలించాలని ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు.రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శిస్తూ, ఐకేపీ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, సర్పంచ్ భీమయ్య, గురువారెడ్డి, అంజయ్య, లింగారెడ్డి, శేఖర్ బాబు, బోడబట్ల తిరుపతి, నరేష్, బీరయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అంబలి వితరణ కార్యక్రమం ముగింపు

**– మహేష్ యాదవ్‌కు సన్మానం**
**- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఐదు రోజుల పాటు సేవా కార్యక్రమం**
**దౌల్తాబాద్, మే 28సిద్దిపేట టైమ్స్:**
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో గత ఐదు రోజులుగా పేద ప్రజలకు అంబలి వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద గొల్ల తుమ్మల మహేష్ యాదవ్ తన తల్లిదండ్రులు తుమ్మల లింగవ్వ స్వామి జ్ఞాపకార్థంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.మెదక్ జిల్లా చేగుంటలో వ్యాపారం నిర్వహిస్తూ నిత్యం తీరికలేని జీవితాన్ని కొనసాగిస్తున్న మహేష్ యాదవ్, పుట్టిన గడ్డకు ఏదో ఒక విధంగా ఉపయోగపడాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పేదలు, కూలీలు, వృద్ధులకు చల్లని అంబలి పంపిణీ చేయడం ద్వారా ఉపశమనం కలిగించారు.ఈ కార్యక్రమం ఐదు రోజుల పాటు నిరంతరంగా కొనసాగగా, గురువారం చివరి రోజును పురస్కరించుకుని స్థానిక మాజీ సర్పంచ్ మాదంశెట్టి భద్రయ్య ఆధ్వర్యంలో మహేష్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా చేపట్టిన ఈ కార్యక్రమం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. సమాజంలో పేదల కష్టాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వేసవిలో తాగునీరు, చల్లని పానీయాల అవసరం ఎంతో ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. సేవా కార్యక్రమాలు గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని స్థానికులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ప్రజలు ఆకాంక్షించారు.